# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 24 ఏప్రిల్ ,2024,పేజీలు 07


## ఎన్నికల నిర్వ హణ శాంతియుత వాతావరణంలో సాగాలి

**- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 23 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్.**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కొంగుముడి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయం భవన





సముదాయంలోని కలెక్టర్ వీసీ సమావేశ మందిరంలో ఆత్మహత్య విపత్తు వారి దాసరవెల్లి తో కలిసి ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో సాగేలా రాజకీయ పార్టీలు కట్టబడింది జాబితా సవరణలో పాల్గొంటారు పరిష్కరించడం జరుగుతుందని శరీరక నైపుణ్యం ఓటర్లు 55 సంవత్సరాలు వారం 12 డి దరఖాస్తులు అధికారికి అందజేయాలని చెప్పారు లెవెల్ ఏజెంట్లకు నియమించారని అన్నారు. సభలు సమావేశాలు నిర్వహణ అనుమతుల కోసం సువిధ యాప్‌లో 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 25 తర్వాత ఓటర్లకు బూతు లెవల్ అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ కి చర్యలు చేపట్టాలని తెలిపారు జిల్లాలో ఫ్లాన్స్ స్కార్ టీం స్టార్టింగ్ సర్వేలియన్స్ టీం విడుదలవారీగా విధులు నిర్వహిస్తున్నాయని అన్నారు రాష్ట్ర సరిహద్దు మరియు జిల్లాల సరిహద్దుల వద్ద ఏర్పాటుచేసిన చెక్పోస్టుల వద్ద తనిఖీలు ఉంగరం చేసినట్లు తెలిపారు ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ జారీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలింగ్ కేంద్రాలలో వసతుల కల్పనకు ప్రణాళిక రూపొంది ంచిన తెలిపారు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు ఎన్నికల నిర్వహణలో ప్రతి సమాచారాన్ని రాజకీయ పార్టీలకు అందజేయడం జరుగుతున్నన్నారు ఎన్నికల స్వేచ్ఛగా నిష్పాక్షి గంగా శాంతి యుతంగా నిర్వహించేందుకు అధికారులు రాజకీయ పార్టీలు సంఘటితంగా సమన్యాయంతో నిరంతరాయంగా కృషి చేయాలని చెప్పారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల విభాగం మధుకర్ తహసిల్దార్లు పలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వన్య ప్రాణుల సంరక్షణ బాధ్యతగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని వన్యప్రాణుల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో కవ్వాల్ టైగర్ రిజర్వ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, ఫీల్డ్ డైరెక్టర్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్.శాంతారామ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల అటవీ అధికారులు శివ్ ఆశిష్ సింగ్, నీరజ్కుమార్, డబ్ల్యు.డబ్ల్యు.ఎఫ్. ల్యాండ్స్కేప్ జాతీయ సమన్వయకర్త భూమినాథన్,



ఏనుగుల ప్రత్యేక కన్జర్వేషన్ నవనీథన్, తరువాయి...5లో

## గిరిజన భూములను కాజేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు

**- ఆదివాసీల హక్కులను కాపాడాలి - తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్**

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్.**

1/70 చట్ట పరిధిలో మందమర్రి మున్సిపాలిటీ ఉన్నప్పటికీ అక్రమంగా గిరిజనుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికి అధికారులు పట్టించుకోవడంలేదని, ఆదివాసీల హక్కులను కాపాడాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్ ఆరోపించారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో



ఆయన మాట్లాడుతూ 1/70 చట్టం పరిధిలో గిరిజనుల భూములు అమ్మకాలు, కొనుగోళ్లు జరగరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, ఆ నిబంధనలను స్థానికులు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు తుంగలో తొక్కి అమ్మకాలు చేస్తున్నారని, 99 సంవత్సరాలకు లిస్ గా పత్రాలు సృష్టించి వాటిని ప్లాట్ల రూపంలో విక్రయిస్తున్నారని, ఇది పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఇంటి నెంబర్లు, కరెంట్ బిల్లులు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సహకరిస్తున్నారని, 1/70 చట్టంపై అధికారులకు అవగాహన ఉందా అని ప్రశ్నించారు. ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న నాయకులు అధికారులను నిలదీయాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు మేలుకొని గిరిజనుల భూములను రక్షించాలని పేర్కొన్నారు. సర్వే నెంబరు 385 లోని భూములను కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఇట్టి విషయమై స్థానిక మున్సిపల్ కమిషనర్ సంప్రదించగా వారి నుండి ఎలాంటి స్పందన లేదని వాపోయారు. ఇప్పటికైనా మున్సిపల్, రెవెన్యూ అధికారులు గిరిజనుల భూములను కబ్జా కాకుండా ఆపాలని, లేని పక్షంలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూన సత్యనారాయణ, కూన వెంకటి, కూన రాంబాయి, రాజేశ్వరి, కూన తిరుపతి, కూన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**- కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్**

**నిర్మల్ ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ శాతం పెంపునకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉడుంపూర్, మైసంపేట్ గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించినందున వారికి సంబంధించిన పోలింగ్ కేంద్రాలను కొత్త మద్దిపడగ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలోని పోలింగ్ కేంద్రంనకు మార్చడం జరిగిందని అన్నారు. కడెం మండలం లోని మైసంపేట్, ఉడుంపూర్ లోని రెండు పోలింగ్ కేంద్రాలు మైసంపేట్ గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 133 లో 173 మంది ఓటర్లు , ఉడుంపూర్ గ్రామం లోని పోలింగ్ స్టేషన్ నెంబర్ 132 లో 1184 మంది ఓటర్లకు గాను 57 మంది ఓటర్లను కొత్తమద్దిపడిగలోని నూతనంగా ఏర్పాటు చేసిన 132ఏ పోలింగ్ కేంద్రం నకు మార్చడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మజర్, గాజుల రవి, సిరికొండ రమేష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## తేదీల ప్రకారం జొన్నల కొనుగులు ప్రక్రియ ప్రారంభం

**బోథ్ ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్.**

బోథ్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న జొన్నల,కొనుగోలు ప్రక్రియను నేరడిగొండ మండలంలోని క్లస్టర్ పరిధిలో గల గ్రామాలకు ,ప్రకటించిన తేదీల ప్రకారం జొన్న పంటను కొనుగోలు చేపడుతున్నట్లు,నేరడిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిఈఓ నాగభూషణం మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం,ఈ నెల 22 నుంచి 28 వరకు కుమారి, క్లస్టర్ లోని గాజిలి,గాంధారి, తర్నం కే, తర్నం బి, కుప్టి కే,29 నుంచి మే 3 వరకు, వడూర్, క్లస్టర్ లోని బొందిడి,దర్భ,సర్దాపూర్, అదేవిధంగా తేదీ 4 నుంచి 8 వరకు వాంకిడి క్లస్టర్ లోని వాంకిడి,బంధం రేగడి, నారాయణపూర్, ఇస్పూర్, రాజుర, పురుషోత్తంపూర్, ధన్నూర్ డి ,కోటికల్ కె,తేదీ 9 నుంచి 11 వరకు బుగ్గారం క్లస్టర్ లోని బుగ్గారం కే,సావర్గం, వెంకటాపూర్, కుంటాల కే, కుంటాల బి, అదేవిధంగా తేదీ 12 నుంచి 14 వరకు, నేరడిగొండ క్లస్టర్, రోల్ మామడ, కిష్టాపూర్, శంకరాపూర్, నేరడిగొండ, లకంపూర్, జస్నాపూర్,తేదీ 15 నుంచి 18 వరకు,తేజపూర్ క్లస్టర్, వాగ్దారి, బుద్దికొండ, మాదాపూర్, తేజపూర్, కుప్టి బి, ముల్కలపాడ్, రాయపూర్,తేదీ 19 నుంచి 21 వరకు, కొరటికల్ బి క్లస్టర్ లోని, ఆరెపల్లి, లింగట్ల, బోరిగాం, కొర్టికల్ బి, నాగ మల్యాల, పీచర,గ్రామాల జొన్న రైతులు ప్రకటించిన తేదీలలో జొన్నలు అమ్మటానికి మార్కెట్ కు,తీసుకురావాలని కోరారు.మరింత సమాచారం కోసం సంబధిత మండల వ్యవసాయ శాఖ, క్లస్టర్ అధికారులను సంప్రదించాలని కోరారు.

## ఊరు ఊర కాషాయం జెండా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదం తో మారు మోగిన గ్రామాలు



**పెంచికల్పేట్ ,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**

మండలంలో మంగళవారం ప్రతి గ్రామ గ్రామాన హనుమాన్ జయంతి ఉత్సవాలను పురుష్కరించు కొని జై హనుమన్ జై శ్రీరామ్ నినాదాలతో వాడ వాడ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై హనుమాన్ విగ్రహం వద్దాకు బ్యారి ర్యాలీతో వచ్చి పూజాలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమం చేసారు.ఈ కార్యక్రమంలో అన్నదాత సముద్రాల సరిత రాజన్న, జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణ రావు, మాజీ సర్పంచు లు ఘనపురం కావ్య నాగేష్,సుధాకర్ స్థానిక నాయకులు, యువకులు మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.

## యువత సేవలో ముందుండాలి .. దారవేణి రాఘవేంద్ర

**తలమడుగు,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**

యువకులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రజలకు అన్ని విధాల తోడునీడగా ఉండాలని తాంసి మండల బీసీ యువజన విభాగం అధ్యక్షులు ధారవేణి రాఘవేంద్ర అన్నారు. తలమడుగు మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో మంగళవారం రోజు తన తండ్రి నరసయ్య జ్ఞాపకార్థం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రమేష్, అమరేందర్,రాజశేఖర్,పెంటన్న రమణయ్య, సాయి కృష్ణ తదితరులు ఉన్నారు.



## ప్రయాణికులకు నిలువ నీడ వేయకుండా అడ్డు పడుతున్న షాడో లీడర్

**- షాపుల యజమాన్యలకు మున్సిపల్ అధికారులు ఎందుకు భయపడుతున్నారు..? - నెల రోజుల క్రితం దాతలు ముందుకొచ్చి గ్రీన్ మ్యాట్, కర్రల వితరణ**

**లక్షెట్టిపేట,23ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

మండుతున్న ఎండలతో ప్రజానీకం ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఎన్నో అవసరాల రీత్యా చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు ప్రయాణం చేస్తుంటారు. లక్షెట్టిపేట పట్టణంలోని







అంబేద్కర్ చౌరస్తాలో ప్రయాణికులకు నిలువ నీడ లేకుండా పోయింది. గత ఎన్నో సంవత్సరాల క్రితమే ఇక్కడ బస్ షెల్టర్ నిర్మించాల్సిన అవసరం ఉన్నది. కానీ ప్రతి సంవత్సరం తాత్కాలికంగా ఎండాకాలం ప్రారంభం కాగానే గ్రీన్ మ్యాట్ తో షెడ్డు వేసి వర్షాకాలం ప్రారంభం కాగానే తీసివేస్తున్నారు. కానీ ఈ సంవత్సరం గత నెల రోజుల క్రితం నుండి ఆర్టీసీవారు దాతల ద్వారా నిధులు సేకరించి షెడ్డు వేస్తామంటే చౌరస్తాలో నిర్వహిస్తున్న షాపుల ఓనర్స్ ఒప్పుకోవడం లేదు. దీంతో మున్సిపల్, ఆర్టీసీ వారు ఏమి చేయలేక పోతున్నారు.

### రోడ్డును ఆక్రమించిన షాపులు

ప్రస్తుతం ఉత్కూర్ చౌరస్తాలో సుమారుగా 12 నుండి 15 ఫీట్ల వరకు రోడ్డును ఆక్రమించి రేకులు వేసి షాపులు నిర్వహిస్తున్నారు. దానిని సరిచేయాల్సిన మున్సిపల్ పాలక వర్గం, అధికారులు ఆక్రమణలు తొలగించడానికి భయపడుతున్నారు.దీనివెనక ఒక షాడో లీడర్ గత నెల రోజులనుండి ప్రయాణికులకు నీడ వేయకుండా తమ వర్గం షాపుల ముందర షెడ్డు వేస్తే వారికీ గిరాకీ సరిగా రాదనే సాకుతో అడ్డుపడుతున్నట్లుగా తెలుస్తుంది. తమ వర్గానికి సంబంచిన షాపుల ముందర షెడ్ వేయకూడదని హుకుం జారీ చేయడంతో మున్సిపాలిటీ సిబ్బంది మనకోచ్చిన గొడవేందుకని వొదిలేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకొని తాత్కాలిక షెడ్ అయినా నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

### వెంటనే తాత్కాలిక షెడ్డు నిర్మించాలి తొగరు రాజు..అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు



ప్రయాణికుల సంక్షేమార్థం ఉత్కూర్‌లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర మూడు పక్కల తాత్కాలిక షెడ్డు నిర్మించాలి. చిన్నపిల్లలు, వృద్ధులు, నిత్యం రాకపోకలు సాగిస్తారు.వారికి నిలువ నీడ లేకపోవడం దారుణం.ఇది ఎన్నో సంవత్సరాల క్రితమే ఇక్కడ పర్మినెంట్ షెడ్డు నిర్మించాల్సింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి.

ఇదేవిషయమై. సూర్య మేజర్ న్యూస్ చీకటి తిరుపతి రిపోర్టర్ మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేయగా చూద్దాం. అని చెప్పడం, ఆర్టీసీ డిఎం కు.ఫోన్ చేస్తే అందుబాటులోకి రాలేదు.

## రాజ్యాంగబద్ధంగా దేశాన్ని పాలించే శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది

**- ఆదిలాబాద్ దుర్గ నగర్‌లో ఇంటింటా ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క**



**అదిలాబాద్ ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్**

రాజ్యాంగబద్ధంగా దేశాన్ని పాలించే శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో పూజలు చేసి ప్రచార రతాన్ని ప్రారంభించిన అనంతరం దుర్గా నగర్ కాలనీలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో కాలనీవాసులతోపాటు కిసాన్ సెల్ రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆశమ్మ, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపల్లి నాగేష్, కౌన్సిలర్ కల్లాల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని, ఆదిలాబాద్ లో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ,ప్రజల సమస్యల కోసం ఢిల్లీలో మీ గొంతుకగా మాట్లాడి ఆదిలాబాద్ కు నిధులు ,నియామకాలు తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఈ ఆడబిడ్డను ఆదరించాలని అభ్యర్థించారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి



**నిర్మల్ ,ఏప్రిల్ 22, సూర్య మేజర్ న్యూస్**

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో సంఘ భవనంలో స్నేహ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వికలాంగులకు అంత్యోదయకార్డులు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో ముందుగా వికలాంగులను గుర్తించాలన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి మంచిర్యాల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెర్రబెల్లి ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి పట్టణంలోని బూత్ నంబర్ 104 బూత్ అధ్యక్షుడు పులి ప్రశాంత్ 45 బూత్ అధ్యక్షుడు జంగపెల్లి సాగర్ 46 బూత్ అధ్యక్షుడు రమిళ్ళ తిరుపతి అధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి పాల్గొని కన్నాల బస్తిలోని ప్రతి ఇంటికి వెళ్లి నరేంద్ర మోడీ పథకాలను వివరిస్తూ కరపత్రాలు,స్టిక్కర్లు అంటిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిగా గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో పాల్గొన్నవారు శక్తి కేంద్ర ఇన్చార్జ్ పట్టణ ఉపాధ్యాక్షుడు భాష బోయిన యుగేందర్,(బి ఎల్ ఏ 2) హనుమాన్ల చంద్రయ్య, కోఆర్డినేటర్ సూరం రాజేంద్రప్రసాద్, పుష్పలత, మన్నెమ్మ,ఓదమ్మ,శిరీష,రజిత,కవిత,బూతు స్థాయి నాయకులు,కార్య కర్తలు పలుగొన్నారు.

## భరంపూర్ గ్రంథాలయానికి 10,000 విరాళాలు అందించిన న్యాయవాది...రోసి రెడ్డి



**తలమడుగు,23 ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

భరంపూర్ ఉద్యోగులను ఇతర గ్రామ ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది మోటివేషన్ స్పీకర్ టి. రోసిరెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో ఇటీవల గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలు ఏర్పాటు చేసి గ్రామ యువకులకు అందించి వాళ్ళ ఉదారతను చాటుకున్న సంగతి తెలిసిందే దానికి తోడుగా అదిలాబాద్ ప్రముఖ న్యాయవాది మరియు మోటివేషనల్ స్పీకర్ టి. రోసి రెడ్డి గ్రంథాలయాన్ని సందర్శించి ఇలాంటి మంచి కార్యక్రమం చేసిన ఉద్యోగులను అభినందించారు. టి.రోసిరెడ్డి తనవంతుగా గ్రంథాలయం అభివృద్ధి కొరకు రూ. 10000 వేలు విరాళాన్ని అందించి వాటితోపాటు రూ.2000 వేల విలువగల పుస్తకాలను అందించి వీటిని సద్వినియోగం పరుచుకోవాలని సూచించారు. అదేవిధంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జి.ప్రవీణ్ సందర్శించి డిఎస్సి కి సంబంధించిన పుస్తకాలను అందించడం జరిగింది. ఉద్యోగుల సంఘం తరఫున గ్రామ యువకుల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మేకల మురళీధర్, ప్రధాన కార్యదర్శి ముజీజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్ కుమార్, లెక్చరర్ నారాయణరెడ్డి న్యాయవాది మధుసూదన్ రావు గ్రామస్తులు యువకులు ఉన్నారు.

## 11 మంది కజ్జర్ల ప్రైమరీ విద్యార్థులకు గురుకుల సీట్లు... అభినందన వెలువలు...

### - విద్యార్థులకు మహానీయుల చిత్రపటాల అందజేత

**తలమడుగు,23 ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

ఒకే పాఠశాల నుంచి 11 మంది విద్యార్థులకు గురుకులాల్లో సీట్లు రావడం దీనికి కృషి చేసిన ఉపాధ్యాయులకు తెచ్చుకున్న విద్యార్థులకు మండల విద్యాధికారి నారాయణ అభినందించడం జరిగింది. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో వేసవి సెలవుల కంటే ఒకరోజు ముందు విద్యార్థుల మార్కులు మరియు వేసవికాలంలో పిల్లలు ఎలా ఉండాలి అనేదానిపై అవగాహన సదస్సును ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులతో అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నారాయణ హాజరు కావడం జరిగింది. మొన్న వెలువడిన గురుకుల ఫలితాల్లో కజ్జర్ల ప్రైమరీ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న 14 మంది గురుకుల పరీక్షలు రాయగా 11 మంది విద్యార్థులు గురుకులాల్లో సీట్లు సాధించిన సందర్భంగా అభినందన సభను కూడా ఏర్పాటు చేశారు ఇందులో ఎంఈఓ నారాయణ మాట్లాడుతూ ఒకే పాఠశాలలో ఇంతటి రిజల్ట్ రావడం అభినందనీయమని ఇతర పాఠశాలలో కూడా ఇలా చదివి ఈ పాఠశాలను ఆదర్శంగా తీసుకోవాలని రానున్న రోజుల్లో మన మండలానికి ఉన్నత పేరును తీసుకురావాలని కోరారు. అనంతరం హెచ్ఎం జ్యోతి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేయడం జరిగింది అదేవిధంగా ఆ క్లాసు టీచర్ చిన్నయ్య పిల్లలకు స్పెషల్ పెన్నులను బహుమతిగా అందజేయడం జరిగింది. మరియు అశోక్ అనే పేరెంట్ విద్యార్థులకు బాక్సులు అందజేయడం జరిగింది. అదేవిధంగా వేసవికాలంలో విద్యార్థులు ఎండలో తిరగద్దని మరియు వారికి ఉపయోగపడే జాగ్రత్తలను సూచనలు ఉపాధ్యాయులు అందజేశారు. అనంతరం పాఠశాల తరఫున ఎంఈఓ ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం కృష్ణారావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం జ్యోతి ఉపాధ్యాయులు లలిత, రాజు, నగేష్, చిన్నయ్య, సంతోషి పాఠశాల చైర్మన్ తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఆత్రం సక్కు

**అదిలాబాద్ ,ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఆత్రం సక్కు, తన నామినేషన్ పత్రాలను ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జోగు రామన్న,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి,లతో కలిసి జిల్లా మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా, కు అందజేశారు.ముందుగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి



విజయ సంకేతాన్ని చూయిస్తూ కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలోపలువురుపార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి

### - కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్

**ఖానాపూర్ రూరల్,ఏప్రిల్23,సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి బిజెపి ప్రభుత్వని ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ మాట్లాడుతు. దేశంలో దేశ సమైక్యతకు సమగ్రతాకు ముప్పు తెస్తున్న బిజెపి ప్రభుత్వని గద్దెదించాలని సూచించారు. బిజెపి ప్రభుత్వం దేవుళ్ళ పేరిట ప్రజలను విభజిస్తూ పాలిస్తుందన్నారు బిజెపి మరోసారి అధికారం వస్తే రాజ్యాంగాన్ని మర్చి దాని స్థానంలో మనువాదన్ని తీసుకొచ్చే ప్రమాద ఉందన్నారు.బిజెపి ప్రభుత్వం ఈ



10 ఏండ్ల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను నల్లచట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందనివిమర్శించారు. ప్రభుత్వరంగా సంస్థలను కార్పొరేటర్లకు అప్పనంగా అప్పాజెప్పిందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలను పెంచుతు ప్రజలపై భారలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వంలో ధనవంతులు మరింత ధనవంతులు అయ్యారని పెదాలు మరింత పెద్దలుగా ఉన్నారన్నారు.దేశ సంపదను అదని. అంబానీలకు దోచుపెడుతుందన్నారు.

## వసతి గృహాల నుండి ఇంటి బాట పట్టిన విద్యార్థులు

**లక్ష్మణ చాంద: ఏప్రిల్ 23,సూర్య మేజర్ న్యూస్**

పాఠశాలలలో వేసవి సెలవులు ప్రారంభం కావడంతో మంగళవారం రోజున చివరి రోజు కావడంతో విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రగతి నివేదికలు అందజేశారు. గురుకుల పాఠశాలలు కేజీబీవీ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు వసతి గృహాల నుండి ఇంటి బాట పట్టారు. విద్యార్థులను ఇంటికి తీసుకు వెళ్లడానికి వారి బంధువులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తిరిగి జూన్ 12న పాఠశాలలు పునం: ప్రారంభమైతాయి. స్కూల్ల ముందు హాస్టల్ల ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సందడి వాతావరణం ఏర్పడింది.



## పల్లె పల్లెనా హనుమాన్ జయంతి వేడుకలు

### - తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలను హనుమాన్ వస్త్రాలను ధరించి వాళ్ల సంతోషాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు



**తలమడుగు,ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్**

పల్లె పల్లె నా వాడ వాడన హనుమాన్ జన్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా భక్తులు జరుపుకున్నారు అదేవిధంగా యువకులైతే గ్రామాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టి సాయంకాలం సమయంలో గ్రామ పురవీధులలో పవన సుత హనుమాన్ విగ్రహాలతో ఫ్లెక్సీలతో శోభాయాత్రను నిర్వహించి హనుమాన్ శ్రీరామ్ పాటలతో నృత్యాలు చేస్తూ తలమడుగు మండలమంతా జైశ్రీరామ్ జై హనుమాన్ నాదాలు హోరెత్తిపోయింది. తలమడుగు మండల కేంద్రంలో మరియు పలు గ్రామాలలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని కోసాయి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన హనుమాన్ ఆలయంలో వేలాది సంఖ్యలో భక్తులు హాజరై హనుమాన్ ను దర్శించి వారి మొక్కులను మొక్కుకున్నారు. అనంతరం చిన్నపిల్లలకు తల్లిదండ్రులు హనుమాన్ జహ్మోత్సవ వేడుకల్లో భాగంగా హనుమాన్ ధరించే వస్త్రాలను వాళ్ళ పిల్లలకు వేసి వాళ్ళ పిల్లల రూపంలో హనుమాన్ను చూస్తూ తరించిపోతూ వాళ్ళ సంతోషాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు.

### సుగుణక్కను అత్యధిక మెజార్టీతో

## గెలిపించడమే మన బాధ్యత

**సిరికొండ ,ఏప్రిల్ 23 ,సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ఆదిలాబాద్ నుంచి విజయం ఆరంభం కావాలి అందుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సిరికొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిరికొండ మండలంలోని కోసు పటేల్ గూడ లో మంగళవారం గ్రామస్తులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి ఆత్రం సుగుణక్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంటుందన్నారు మారుమూల ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం ను గెలిపించాలని అన్నారు ఇందులో భాగంగా ప్రధానమంత్రి మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదవారికి ఎన్నో హామీలు ఇచ్చిన ఏ ఒక్కటీ ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే నల్లధనాన్ని వెలికి తీసి పేదవారికి ప్రతి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పిన ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు.ఇలా ఎన్నో హామీలు ఇచ్చిన అవి పేదవారికి వర్తించలేదని గొప్పవారికి అందాయని అన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం నుంచి అందాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ్ పటేల్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్, సంజీవ్ మల్లేష్ కుమరం యాదవ్ రావ్, గ్రామ పటేల్ కుమరం రావుజీ దేవరి కుమరం జంగుబాపు మహాజన్ కోరేగ వాగు కార్బారి కుమరం కోసెరావ్ లింబరావ్ జంగు కటోడ గ్రామ మహిళలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 24 ఏప్రిల్ 2024

### ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్ల పాలనలో

# ఆదిలాబాద్ పార్లమెంట్ బీజెపి టిఆర్ఎస్ చేసిందేమీ లేదు

- ఓటమి భయంతోనే బీజెపి నేతల చౌకబారు మాటలు
- జన జాతర సభ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి




**అదిలాబాద్ ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆత్రం సుగుణ నామినేషన్ సందర్భంగా నిర్వహించిన జన జాతర సభ విజయవంతం అవడంతో బీజెపి పార్టీలో ఓటమి భయం చుట్టుకుందని అందుకే ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులపైన అవాకులు చేవాకులు పేల్చి చౌకబారు విమర్శలు చేసిన గోడం నగేష్ ఆత్మ విమర్శ చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారు.మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు గోడం నగేష్ చేసిందేమీ లేదని పదేళ్ల ప్రత్యేక పాలనలో టిఆర్ఎస్ బిజెపి ఆదిలాబాద్ జిల్లాకు ఏనాడు ప్రత్యేక నిధులు సమకూర్చలేదని అభివృద్ధికి దూరంగా ఉంచిన వారే అభివృద్ధి గురించి మేము మాట్లాడితే మాపై విమర్శలు చేస్తున్నారని ఈ విధానం, వైఖరి మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

**జీవో నెంబర్:03 వైఖరి ఏమిటో.**

జీవో నెంబర్ 3 తాను కేబినెట్ మంత్రీగా ఉన్నాడు తీసుకొచ్చాను అని చెబుతున్న ఈ పెద్ద మనిషి అధికార బీఆర్ఎస్ పార్టీలో ఉండి, జీవో నెంబర్ 03 రద్దు చేసేటప్పుడు ఆదివాసి గిరిజనులవైపు మాట్లాడకుండా అధికార పార్టీకి కొమ్ము కాసి కనీసం సుప్రీంకోర్టు మెట్లు కూడా ఎక్కకుండా మరొక్కసారి ఆదివాసీల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు.

**గోడం నగేష్ జిల్లా విద్యార్థి లోకానికి క్షమాపణ చెప్పాలి**

తెలంగాణ విభజన హామీలు ఆదిలాబాద్ జిల్లాకు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎంపీగా ఉన్న మీ ఇంటికి వస్తే నాతో పాటు 11 మందిపై కేసులు పెట్టింది నిజం కాదా?? ఏ ఒక్క రోజైనా అప్పటి ముఖ్యమంత్రిని గిరిజన యూనివర్సిటీ గురించి, జిల్లాకు జనరల్ యూనివర్సిటీ గురించి మాట్లాడినారా!?

**నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏమైంది.**

బోథ్ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల లేదని ఏర్పాటు చేయాలని 10 సంవత్సరాలు డిమాండ్ చేస్తే ప్రజల డిమాండ్ ను పక్కనపెట్టి ప్రైవేటు కాలేజీకి అనుమతులు ఇప్పించి డిగ్రీ కళాశాల రాకుండా అడ్డుకున్నది మీరు కాదా కాబట్టి మీరు క్షమాపణ చెప్పాలి?!కుప్టీ ప్రాజెక్టును ఇదిగో ప్రాజెక్టు అదిగో ప్రాజెక్టు అంటూ ఇన్ని సంవత్సరాల వరకు రాకుండా, అడగకుండా ఉండి బోథ్, ఖానాపూర్ నియోజకవర్గం నీళ్లు అందకుండా చేసిన మీరు క్షేమపన చెప్పాలి!?

**ఆదిలాబాద్ జిల్లాకు బీజెపి చేసిందేమి లేదు.**

పది సంవత్సరాల బీజెపి టీఆర్ఎస్ పాలనలో సిసిఐ గురించి మాట్లాడని మీరు, తుమ్మడిశెట్టి ప్రాజెక్టు గురించి మాట్లాడని మీరు, ఆదిలాబాద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల నియామకం గురించి మాట్లాడని మీరు, ఆదిలాబాద్ -ఆర్మూర్ రైల్వే లైన్ గురించి మాట్లాడని మీరు ఈరోజు ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని విమర్శించారు.

**ఇంద్రవెల్లి ఘటన గురించి**

ఇంద్రవెల్లి ఘటన గురించి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి, ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ఘటనకు క్షమాపణలు కోరుతూ ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని, ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం చుట్టూ స్మృతి వనం ఏర్పాటు చేస్తామని, వారికి ప్రభుత్వంలో, సమాజంలో తగిన గుర్తింపుని ఇస్తామని ప్రకటించిన విషయం విధితమే కానీ ఇన్ని రోజులు ఇంద్రవెల్లి గురించి మాట్లాడని మీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర మంత్రిగా ఉండి కనీసం అమరవీరులకు నివాళు లర్పించుకోవడానికి వీలు లేకుండా 144 సెక్షన్ పెట్టించింది మీరు కాదా? అని ప్రశ్నించారు, ఇంద్రవెల్లి అమరవీరులు ఏ హక్కుల కోసమైతే పోరాడినారో ఆ హక్కులు భూమిపై హక్కులు ఇచ్చింది, వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది మౌలిక వసతులు కల్పించింది కాంగ్రెస్ పార్టీ కదా!?అని అన్నారు. కేవలం ఎన్నికల కోసమే ఇంద్రవెల్లి ఘటనను మీడియా ముందుకు తీసుకువచ్చి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ప్రజలు అర్థం చేసుకోవాల్సిందిగా విన్నపించారు.ఆదివాసులు భూయాజమాన్య హక్కులు రావాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కోయ పోచమ్మగూడ ఆదివాసి మహిళలపై వారిని వివస్త్రాలు చేసి జైలుకు తరలించి నాడు గోడం నగేష్ ,ఎందుకు స్పందించలేదు? అని సవాల్ చేశారు.కనీసం వారిని ఎందుకు ప్రశ్నించలేదని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా కమిటీ అడుగుతుందన్నారు.అడవి నుంచి ఆదివాసి గిరిజనులను గెంటివేసే విధంగా కార్పొరేట్లకు మైనింగ్ అనుమతులు ఇచ్చే నూతన ఫారెస్ట్ కన్జర్వేటివ్ యాక్ట్ ఎందుకు వ్యతిరేకించలేదు దానిపైన ఎందుకు మీరు అడగలేదు ఆదివాసీలను ఎందుకు ఐక్యం చేయలేదు బిజెపి పార్టీని ఈ విషయంలో ప్రశ్నించే దమ్ము ఆదివాసుల వైపు నిలబడే దమ్ము ధైర్యం మీకు ఉన్నాయా అని సవాలు విసురుతూన్నాం.ఆదివాసుల విద్య గురించి కపట ప్రేమ చుయించిన మీకుఇప్పటికీ ఆదివాసిగూడెలలో ప్రత్యేక రాష్ట్రంలో కూడా మీరు అధికారంలో ఉండగా ఎన్ని అంగన్వాడీలు, భవనాలు మంజూరు చేయించారన్నారు.ఏకోపాధ్యాయ పాఠశాలలను మూసివేసి గ్రామపంచాయతీ బిల్డింగులుగా మార్చినాడు ఈ ఆదివాసి బిడ్డల ఈ గిరిజన బిడ్డల చదువు గురించి ఏనాడైనా మాట్లాడారా!?అని ఎద్దేవా చేశారు.

**హైమన్ డార్ఫ్ ఉపాధ్యాయ ట్రైనింగ్ సెంటర్ మూసివేసిన నాడు ఎందుకు ఈ గిరిజన బిడ్డల గురించి మీరు మాట్లాడలేదు!?**

2008లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ కేంద్రంగా ఏర్పాటుచేసిన బి.ఎడ్ కళాశాల లెక్చరర్ పోస్టులు ఈ 10 సంవత్సరాలలో ఎందుకు నియమించలేదు మీరు ఎందుకు అడగలేదు!?బోథ్ నియోజకవర్గానికి వచ్చిన గిరిజన మహిళ గురుకుల కళాశాల తరలి వెళ్తుంటే మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు!? అని ప్రశ్నించారు.వ్యక్తిగతంగా ఇంత మాట్లాడిన మీరు ఆదివాసీలపై ప్రేమ ఉంటే ఏ ఒక్క రోజైనా ఈ గిరిజనుల కోసం ఒక్క ట్రైనింగ్ సెంటర్ను ప్రారంభించి ఎంతమంది నిరుద్యోగులను ఉద్యోగాలకు సిద్ధం చేశారు చెప్పగలరా!?నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత ఆదిలాబాద్ జిల్లాకు న్యాయంగా రావలసిన సైనిక్ స్కూల్, నవోదయ పాఠశాల, ఇతర జాతీయ సంస్థలు రాకుండా అడ్డుకున్నది ఎవరు, విషయంలో మీరు ఎందుకు ఈ జిల్లా ప్రజల తరఫున మాట్లాడలేదు అని కాంగ్రెస్ పార్టీ ఖితపూర్వకంగా మిమ్మల్ని అడుగుతా ఉందన్నారు.సొంత మండలం బజార్హత్నూర్లో ఎమ్మార్వో కార్యాలయం సొంత భవనం నిర్మించని మీరు, సొంత మండలంలో గిరిజాయి, దేద్ర, ఉమర్ డా, కొత్తపల్లి గ్రామానికి బ్రిడ్జి, మోడల్ కళాశాల వరకు సిసి రోడ్డు వేయించని మీరు ఆదిలాబాద్ జిల్లాకు ఏదో చేస్తారన్న భ్రమలో ప్రజలు లేరని మీ ఓటమి ఖాయమని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందన్నారు.తెల్లవారితే బీజెపి పార్టీ మైనార్టీల మీద ఎంఐఎం మీద విద్వేషం వెళ్లగకే మీరు బైంసా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎంఐఎం కి ఓటు వేసింది మీరు కాదా ఎన్నికల కోసం ఇప్పుడు జైశ్రీరామ్ ఎత్తుకొని హిందువులను మరొక్కసారి మోసం చేయడానికి ముందుకు వచ్చారని మేము, ఈ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అనుకుంటున్నారు.ఈ సందర్భంలో మీ కుటుంబ రాజకీయ నీతిని ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యావంతురాలు, ప్రజా జీవితం గడిపిన మచ్చలేని నాయకురాలు ఆత్రం సుగుణ ఆక్క గెలుపు కోసం ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోంరం కోటేశ్వర్, ఇచ్చోడా మండల అధ్యక్షులు కళ్ళేం నారాయణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమూద్ ఖాన్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు కొత్తూరు లక్ష్మణ్, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముస్తఫా, శంకర్ పటేల్, మధుకర్, ఆశన్న, తుకారం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**సిరికొండ ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు జరుపుకున్నారు అదే విదంగా భక్తి శ్రద్ధలతో వైభవంగా పూజలు నిర్వహించారు అనంతరం అన్నదానము కార్యక్రమము చేశారు భక్తి భావంతో ఘనంగా జరుపుకున్నారు.

## కన్నులపండువగా హనుమాన్ జయంతి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 23 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాకేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేస్లాపూర్ వీరంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు వొజ్జులా శిరీష్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు వారణాసి శ్రీనివాస్ మాడుగుల నారాయణ మూర్తి మహేష్ శర్మ శేఖర్ శర్మ నేతృత్వంలో సుప్రభాత సేవ కలశ గణపతి పూజ పుణ్యాహవచనం అఖండ దీపారాధన .ధ్వజారోహణము నవగ్రహ స్థాపన పూజ శ్రీ ఆంజనేయ స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం సహస్ర తమలాపత్ర సహస్ర ఫల పుష్పర్చన .నవగ్రహ రుద్రహావనము బలిహారణము పూర్ణాహుతి.మంగళ హారతి మహామంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ మహాదాశీ ర్వచనము.మహాప్రసాద( అన్న దానం)కార్యక్రమలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని ఎమ్మెల్సీ దండే విఠల్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ జడ్పీటిసి అరిగెల నాగేశ్వరరావు ఎంపీ మల్లికార్జున్ మర్శకోల సరస్వతి మాజీ ఎంపిపి బాలేశ్వర్ గౌడ్ చిలువేరి వెంకన్న దర్శించుకున్నారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు ధర్మపురి వెంకటేశ్వర్లు కార్యదర్శి గుండ వెంకన్న కోశాధికారి పిన్న వివేక్ ప్రచార కార్యదర్శి చిలుకూరి రాధాకృష్ణ చారి తుజాలపూర్ మురళీధర్ గౌడ్ ఏకీరాల శ్రీనివాస్ సతీష్ చెట్ల రాజు డాక్టర్ మధు రూపనర్ రమేష్ సుధాకర్.లక్షణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## భీమా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

### - తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విష్ణువర్ధన్

**వాంకిడి, ఏప్రిల్ 23,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని సోనాపూర్ గ్రామానికి చెందిన మడావి విజయ ఇటీవల మృతి చెందగా, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి పథకం కింద తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుంచి రూ.2 లక్షలు మంజూరయ్యాయి. కాగా నామినిగా ఉన్న మృతురాలి తండ్రి మడావి జలపతికి బ్యాంకు మేనేజర్ విష్ణువర్ధన్ మంగళవారం భీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా కలిగి ఉన్న ప్రతీ ఒక్కరు భీమా చేయించుకుని పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్, అకౌంటెంట్ అనిల్, క్యాషియర్ వాగు, సీఎస్సీ ప్రతినిధి దుర్గం రాకేష్ లు పాల్గొన్నారు.



# నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 23 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో విధులు కేటాయించబడిన నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి నోడల్



అధికారులతో ఎన్నికల ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 001-ఆదిలాబాద్ (ఎస్.టి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్.టి.) శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, సహాయ ఖర్చుల పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, ఎం.సి.ఎం.సి., కంట్రోల్ రూమ్, ఖర్చుల పర్యవేక్షణ కమిటీలు, ఎన్నికల సంబంధిత విభాగాల అధికారులతో పాటు అదనపు సిబ్బందిని నియమించడం జరుగుతుందని, నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాధారణ, ఎన్నికల, పోలీస్ పరిశీలకులు ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తారని, జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి. వి. ప్యాట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 24, 25 తేదీలలో ఆదిలాబాద్ లో జరగనున్న సమావేశానికి హాజరు కావలసి ఉంటుందని, మే 9వ తేదీ నుండి సెక్టార్ అధికారులకు వాహనాలను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని, 85 సంవత్సరాల వయసు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని, ఈ క్రమంలో జిల్లాలో నిర్వహించిన వాహన తనిఖీలలో 1 కోటి 41 లక్షల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని, సంబంధిత వ్యక్తులు సరైన ఆధారాలతో సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ సెల్ లో సంప్రదించి నగదు తీసుకు వెళ్తున్నారని ఎలాంటి జాప్యం లేదని తెలిపారు తెలిపారు. మే 13న జరగనున్న పోలింగ్ రోజున జిల్లాలోని అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మ్యాన్‌పవర్ నిర్వహణలో భాగంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, రాండమైజేషన్, ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించాలని, శిక్షణ నిర్వహణలో భాగంగా ఎన్నికల కార్యకలాపాలలో పాల్గొనే అధికారుల సామర్థ్యం పెంపుదల, శిక్షణ, వేదికల ఏర్పాట్లు, సామాగ్రి పంపిణీ, రాజకీయ పార్టీల అభ్యర్థులు ఏజెంట్లకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సామాగ్రి నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి ఫారములు, బ్యాలెట్ పత్రాలు, చెరగని ఇంక్, ఇతర ఎన్నికల సామాగ్రి సేకరణ, పంపిణీ చేయాలని, రవాణా నిర్వహణలో భాగంగా ఎన్నికలలో ఉపయోగించవలసిన అన్ని రకాల రవాణా అవసరాలు, లభ్యత, కొరత ఏర్పడినప్పుడు ఇతర జిల్లాల నుండి సర్దుబాటు, జిల్లాలో కేటాయింపు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వీప్‌లో భాగంగా ప్రణాళికను ఖరారు చేసే బాధ్యత, సర్వే, ఓటర్ల నమోదును పెంచే మార్గాలను రూపొందించడం ఎన్నికల ముందు, తరువాత స్వీప్ డాక్యుమెంట్ చేయవలసి ఉంటుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, జిల్లా రక్షణ ప్రణాళికలో భాగంగా రోజు వారిగా రక్షణ చర్యల నివేదిక, బలగాల కేటాయింపు, శిక్షణ, బస, రవాణా, క్లిష్టమైన పోలింగ్ కేంద్రాల అంచనా, రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు విధులు కేటాయించబడిన సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలని, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నియమించబడిన ప్రత్యేక బృందాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లాలోని షాడో ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## - ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**



దేశం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఖానాపూర్ మండలంలోని గోసం పల్లె గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ తో పాటు బిఆర్ఎస్ నాయకులు అదే విధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ, బిఆర్ఎస్, ముదిరాజ్ సంఘం సభ్యులు వందల సంఖ్యలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థము పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిజెపి పార్టీ కుల మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలను విచ్చిన్నం చేస్తుందని, అనాలోచిత నిర్ణయాల వల్ల నిరుద్యోగుల సంఖ్య పెరిగిందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలహితం కోసం ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత తమదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మన అంతిమ లక్ష్యం కావాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ వెంట దొనికేని దయానంద్, రాజురా సత్యం,నిమ్మల రమేష్ , షబ్బీర్ పాషా,జాన్నరపు శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల సంరక్షణ బాధ్యతగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మొదటి పేజీ తరువాయి...

పశ్చిమబెంగాల్ డబ్ల్యు.డబ్ల్యు. ఎఫ్. అసిస్టెంట్ మేనేజర్ కుల్దీప్శతో కలిసి పోలీసు, అటవీ, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ, పశు సంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వన్యప్రాణులు, మానవుల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్యప్రాణులతో పాటు మానవ జీవితాల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఏనుగుల ఆవాసాలు గుర్తించాలని, ఏనుగుల జనావాసాలలోకి రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏనుగులు అటవీ ప్రాంతాలలోనే ఉండే విధంగా త్రాగునీరు, ఆహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా అడవిలో ఆక్రమణకు గురి అయిన అటవీ భూ ప్రాంతాన్ని స్వాధీనపర్చుకొని, వన్యప్రాణులకు ఆహారం అందించే విధంగా పండ్ల మొక్కలు నాటేందుకు చర్యలు



తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఏనుగులు జనావాసాలలో వచ్చినప్పుడు తీసుకోవలసిన చర్యలు, పాటించవలసిన జాగ్రత్తలు, ప్రవర్తనా తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అటవీ సమీప గ్రామాలలో చోటు చేసుకునే తక్షణ చర్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా తక్షణ చర్యలలో భాగంగా 144 సెక్షన్ అమలు చేసే విధంగా చూడాలని తెలిపారు. దట్టమైన అటవీ ప్రాంతంలో తక్కువ సంఖ్యలో ఉన్న నివాసాలను ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రాంతాలలో వన్యప్రాణుల రక్షణలో భాగంగా భద్రతా వాహనాలు, డ్రోన్లు, నైటి విజన్ పరికరాల ద్వారా వన్యప్రాణుల కదలికలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సంబంధిత నివేదికలను ట్రాకింగ్ సెల్కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి మంగళవారం వచ్చిన సమాచారం మేరకు పద్మావతి నగర్ ఖానాపూర్ టౌన్ లోని వేర్వేరు చోట్ల అక్రమంగా నిల్వ చేసి ఉంచిన పిడిఎస్ బియ్యం సుమారు 55 క్వింటాళ్లు లను స్వాదిన పరుచుకొన్నమని ఎస్సై లింబాద్రి తెలిపారు. అక్రమంగా బియ్యాన్ని నిలవ చేసి ఉంచిన కడమంచి లక్ష్మణ్, పాతం పోశెట్టి, గడ్డం ప్రభాకర్, అను వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై జి. లింబాద్రి తెలియజేసారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకుని అత్యవసర వైద్య సేవలు పొందండి - సింగరేణి యాజమాన్యం

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్.**

మెడికల్ కార్డు కలిగిన సింగరేణి మాజీ ఉద్యోగులు వారి భార్యలు సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకుని, అత్యవసర వైద్య సేవలు పొందాలని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఉద్యోగులు సిపిఆర్ఎంఎస్ -ఎన్.ఈ (నాన్ ఎగ్జిక్యూటివ్ ) రెన్యువల్ కొరకు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో లైవ్ సర్టిఫికేట్ సమర్పించడం జరుగుతుందని, కానీ దాదాపు 1066 మంది మాజీఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు గత నవంబర్ నెల నుండి ఇప్పటివరకు వారి మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించలేదని, కార్డు రెన్యువల్ చేసుకోని కారణంగా వారి మెడికల్ కార్డు సేవలు నిలిపివేయబడ్డాయని తెలిపారు. మెడికల్ కార్డు రెన్యువల్ కొరకు లైవ్ సర్టిఫికెట్ సమర్పించని మాజీ ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల భార్యలు ఆన్లైన్ ద్వారా లైవ్ సర్టిఫికెట్ సమర్పించి వారి మెడికల్ కార్డును రెన్యువల్ చేసుకుని అత్యవసర వైద్య సేవలను పునఃరుద్దరించుకోవాలని సింగరేణి యాజమాన్యం తెలిపింది.

## అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవం



**నిర్మల్ ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ నియోజకవర్గంలోని పలు హనుమాన్ ఆలయాలలో పూజలు నిర్వహించిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు,.మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ హనుమాన్ మందిరం, భాగ్యనగర్ రాధ కృష్ణ ఆలయం, బంగల్ పెట్ దర్వాజా హనుమాన్ ఆలయం, ఆదర్శనగర్ వీరాంజనేయ హనుమాన్ టెంపుల్ ,ప్రియదర్శిని నగర్ అభయాంజనేయ హనుమాన్ మందిరంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు స్థానిక మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు నిర్మల్ జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ,హనుమంతుడి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని అంజనీ పుత్రుడిని వేడుకున్నారు. భాగ్యనగర్ హనుమాన్ ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి రావును పూలమాలతో సన్మానించారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పోల్గొన్నారు .ఈ కార్యక్రమంలో మేడిపల్లి మాజీ సర్పంచ్ సోమ భీమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలుక రమణ , తోట సురేందర్ , తోట నర్సయ్య , ఆనంద్ , సత్యనారాయణ,శ్రీకాంత్,లక్మ సతీష్,రాజేశ్వర్ లింగన్న , మూడరపు గంగాధర్,భురాజ్,కొంతం గణేష్,వంశీ, తదితరులున్నారు.



మా చిన్నారి హాన్వి పాపకు జన్మదిన శుభాకాంక్షలు

తల్లి - తండ్రి
సింధుజా - సురేష్
అమ్మమ్మ - తాతయ్యలు
మడ్డి లక్ష్మి - వేణుగోపాల్
బాలసాని రజిత - రమేష్
చిత్తారి మమత - కిరణ్
అమ్మమ్మ - మంద పద్మ

## కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరా ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలి - కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**నిర్మల్ ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్**

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరా ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను అదేశిచారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ




మందిరంలో రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులు, మిల్లర్లతో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..కస్టమ్ మిల్లింగ్ రైస్ ( సిఎంఆర్) సరఫరాను వెంటనే పూర్తి చేయాలనీ ఆదేశించారు. మిల్లింగ్, మిల్లింగ్ చేసిన ధాన్యం లోడింగ్, సరఫరా ప్రక్రియ నిరంతరం జరగాలని సూచించారు. ఇప్పటివరకు మిల్లింగ్ ప్రారంభించని మిల్లర్లకు నోటీసులు జారీ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లుల వారీగా మిల్లింగ్, ధాన్యం నిల్వల వివరాలపై మిల్లర్ల వారీగా సమీక్షించారు. ధాన్యం నిల్వలు, మిల్లింగ్, సరఫరా కు సంబంధించిన డాటాను ఆన్లైన్ లో రోజువారీగా అప్డేట్ చేయలని ఆదేశించారు. అనంతరం మిలర్ల వారిగా లక్ష్యం, పూర్తిచేసిన సీఎంఆర్ సరఫరా వంటి అంశాలపై పై చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ లు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, డీఎస్ఓ నంధిత, డిఎం సివిల్ సప్లైయి శ్రీకళ, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మిల్లర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**నిర్మల్ ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్, పూసల గల్లి శ్రీ రాధాకృష్ణ దేవాలయం 36వ వార్షికోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు ధ్వజారోహణ హెూమం తదితర కార్యక్రమాల అనంతరం రాధాకృష్ణులను రంగురంగు పూలతో అలంకరించారు. ఈ కార్యక్రమాలు రేపటి వరకు కూడా సాగుతాయన్నారు.రేపు పూజ కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సభ

**వేమనపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం నీల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సభ మాజీ జడ్పీటీసీ నీల్వాయి ఎంపీటీసీ ఆర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్. బిజెపి పార్టీలు తోడుదొంగల వ్యవహరిస్తున్నారు వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు ఒక సైనికులు లాగా పనిచేసి మన ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్త తోటి సమావేశంలో పార్టీ కార్యకర్తల సన్నాహక సభకు ముఖ్య అతిధిగా పెద్దపల్లి పార్లమెంట్ బెల్లంపల్లి ఎన్నికల ఇంచార్జి వెంకట గిరి వేమనపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఈ సభలో లివేమనపల్లి మాజీ జడ్పీటీసీ నీల్వాయి ఎంపీటీసీ ఆర్ సంతోష్ కుమార్లి గారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా లిగడ్డం వంశీ కృష్ణలి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కేంద్రంలో రానున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష పార్టీలు అయిన బిఆర్ఎస్ బీజేపీ రెండు తోడు దొంగలు, అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వేమనపల్లి మండల వివిధ గ్రామ పంచాయతీల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబెర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**జైనూర్ ,ఏప్రిల్ 23 ,సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణక్క ను భారీ మెజారిటీతో గెలిపించాలని జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహేమద్, పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు షేక్ రషీద్ లు అన్నారు. మంగళవారం మండలంలోని గౌరీ గొండ్ గూడా, కోలామ్ గూడాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుగుణక్క ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు, గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యాని ఫెస్టోను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం మే, కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు దిన సారి వేతనం రూ. 400 అందించే పథకంకు శ్రీకారం చుడతామన్నారు. ఈ ప్రచారంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు ఆత్రం గుండా, ఆత్రం అన్నిగా, సిడం మారు, మెస్రం షేకు, గ్రామ పటేల్ మెస్రం జల్పాత్, పాల్గొన్నారు.

## నూతన బీజేపీ మహిళ మోర్చ కమిటీ ఎన్నిక



**మందమర్రి టౌన్, ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్.**

భారతీయ జనతా పార్టీ మందమర్రి మహిళ మోర్చ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మహిళా మోర్చ పట్టణ అధ్యక్షురాలు మల్యాల పార్వతి, మందమర్రి బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షులు మార్త కుమారస్వామి తెలిపారు. మందమర్రి పట్టణంలో మంగళవారం నిర్వహించిన కమిటీ సమావేశానికి జిల్లా మహిళా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి, ముఖ్య అతిథులుగా చెన్నూరు అసెంబ్లీ మహిళ జనరల్ సెక్రెటరీ స్వప్న రాణి, మంచిర్యాల అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ వాణిశ్రీ, బెల్లంపల్లి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ కమల పాల్గొన్నారు. మహిళా కమిటీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా మార్త రమణి రావు, చీటీ స్వప్న, ఉపాధ్యక్షులు టి షామిలి, జి రజిత, జి యమున, పి భాగ్య, ట్రెజరర్ గా జవ్వాజి రాణి, కార్యదర్శులుగా బి రాజేశ్వరి, బి శశి, బి రజిత, బి ఇంద్ర, ఆర్ పూజ, టీ కుమారి, నల్ల శిరీష, గుర్రం లక్ష్మి లు నూతన కమిటీలో ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు జోగుల శ్రీదేవి ని పట్టణ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు తుపాకుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు పీ దీప, దోనుగు పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ డిపోకు రూ.40,22,743

**నిర్మల్ ఏప్రిల్ 23 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు ,ఉద్యోగులను డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి మంగళవారం అభినందించారు. సోమవారం ఒక్కరోజు నిర్మల్ డిపోలో 40,22,743 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. నిర్మల్ డిపో నుండి ఆంధ్రప్రదేశ్ ఇతర రూట్లలో అన్ని కలిపి ఇంత ఆదాయాన్ని తీసుకువచ్చిన సిబ్బందిని కొనియాడారు. డిపో కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల నిబంధనల ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,ఏప్రిల్23, సూర్య మేజర్ న్యూస్ :**
లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరుగనున్న ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్‌లతో కలిసి సమీకృత కంట్రోల్ రూమ్, ఎం.సి.ఎం.సి., సి-



విజిల్, సోషల్ మీడియా అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో భాగంగా మే 13న పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ఉంటాయని, జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, సహాయ ఖర్చుల పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలను నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత ఫిర్యాదుల కొరకు కంట్రోల్ రూమ్తో పాటు సి-విజిల్, టోల్ ఫ్రీ నెంబర్ 1950ను ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అందుబాటులో ఉంటుందని, సి- విజిల్ ద్వారా ఎన్నికల నిబంధనల ఉల్లంఘన, ఇతర ఫిర్యాదులను 100 నిమిషాల వ్యవధిలోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు, ప్రచార కార్యక్రమాల రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే సంబంధిత ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభపెట్టే నగదు, బంగారం,మద్యం, కానుకలు తరలింపు జరుగకుండా చెక్‌పోస్టుల వద్ద నియంత్రణ చర్యలలో భాగంగా ప్రతి వాహన తనిఖీలతో పాటు నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత ప్రాంతానికి చేరుకొని తగు చర్యలు తీసుకునే విధంగా సమన్వయంతో పని చేయాలని, తనిఖీల సమయంలో ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీ తప్పనిసరిగా చేయాలని, రిజిస్టర్లను నిర్వహించాలని తెలిపారు. చెల్లింపు వార్తలను గుర్తించి ఎన్నికల ఖర్చుల పరిశీలకులకు సమాచారం అందించాలని, ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనల కొరకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల నుండి సువిధ ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో అనుమతి మంజూరు చేయాలని, శాటిలైట్/ కేబుల్ ఛానెల్స్ వార్తలను పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని ఆదేశించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్లు, స్థానిక కేబుల్ నెట్వర్క్, సోషల్ మీడియా, బల్క్ ఎస్.ఎం.ఎస్.లు, బల్క్ వాయిస్ మెసేజ్లు, ఇతర ఆడియో, వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎం.సి.ఎం.సి.నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని తెలిపారు. బల్క్ ఎస్.ఎం.ఎస్., వాయిస్ మెసేజ్లపై సంబంధిత మొబైల్ నెట్వర్క్ ప్రతినిధులతో మాట్లాడి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కారు బోల్తా,తప్పిన ప్రమాదం

**కడెం,ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్ :** కడం మండలం ధర్మాజీపేట్ గ్రామంలో మంగళవారం నలిమెల అనిల్ అనే వ్యక్తి కారుని అతి వేగంగా అజాగ్రత్త గా నడపడం వలన దర్మాజీపేట్‌లో మెయిన్ రోడ్ ప్రక్కనే వున్న కరెంట్ పోల్ కి ఢీ కొట్టి అక్కడే ప్రక్కనే గల టేల షాపులోనికి దుసుకెళ్లింది.ఈ ప్రమాదంలో డ్రైవర్ తలకు స్వల్ప గాయము మరియు పక్కనే వున్న శివానంద్ అనే వ్యక్తి తలకి స్వల్ప గాయము అయినదని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్ పై తగు చర్యలు తీసుకోవాలనే స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కదం ఎస్సై యం. కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

## ఉచిత అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కడెం,ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్ :**
కడం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో బొద్దు గంగన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అంబలి కేంద్రాన్ని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించి, ప్రజలకు అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్ విద్యార్థులు అనాథపిల్లలకు చేయూత

**బోథ్, ఏప్రిల్ 23,సూర్య మేజర్ న్యూస్**



బోథ్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా సేవా కార్యక్రమాల్లో పాలు పంచు కొనేవిధంగా వారి పాకెట్ మనీ వారంరోజుల పాటు జమ చేయడం జరిగింది.విద్యార్థులు జమ చేసిన డబ్బుకు, అంతే మొత్తం స్కూల్ మేనేజ్మెంట్ కలిపి , ఈ డబ్బు ను ప్రగతి ఫౌండేషన్ అనాథాశ్రమము హైదరాబాద్ కు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని,మనవంతు ఎంతో కొంత సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు తెలియజేశారు.

## అలరించిన కుస్తీ పోటీలు

**ముధోల్,23ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన ముధోల్లోని జటాశంకర్ ఆలయ ప్రాంగణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు హెూరాహెూరీగా సాగాయి. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మల్లయోధులతోపాటు మహారాష్ట్రకు చెందిన మల్లా యోధులు పాల్గొన్నారు. మల్ల యోధులు చివరి వరకు నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడిన తీరు చూపరులను కనువిందు చేసింది. ముఖ్యంగా చిన్నారులు సైతం కుస్తీ పోటీల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరి కుస్తీ పోటీలో గెలుపొందిన విజేతకు ఐదు వేల నగదును అందించారు. దాదాపు మల్ల యోధులకు లక్ష వరకు నగదు బహుమతులను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ముధోల్ కుస్తీ పోటీలు అంటే మల్లాయోధులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వీక్షకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైతం కుస్తీ పోటీల సందర్భంగా గట్టి బందోబస్తు నిర్వహించారు. కుస్తీ పోటీలను చూడడానికి యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి అధ్యక్షుడు గుంజలోల్ల నారాయణ, కోశాధికారి మేత్రి సాయినాథ్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షుడు రోళ్ల రమేష్, సంఘం సభ్యులు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి



**ముధోల్,23ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన ముధోల్తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా మంగళవారం జరుపుకున్నారు. ముధోల్ లోని దక్షిణముఖి హనుమాన్ ఆలయంలో వేద పండితులచే స్వామివారికి ప్రత్యేక తమలపాకుల అలంకరణ, పంచామృతా భి షేకం, సింధూర అష్టోత్తరనామార్చను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు ఇరుముళ్లను కట్టుకొని కొండగట్టు బయలుదేరారు. అనంతరం వచ్చిన భక్తులందరు అంజన్న స్వామికి మొక్కులను చెల్లించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఆర్డీవో

**ముధోల్:23ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఈదురుగాలులతో కురిసిన వడగండ్ల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి.దీంతో మంగళవారం ఆర్డీవో కోమల్ రెడ్డి మండలంలోని విట్టోలి గ్రామంలో దెబ్బతిన్న సుమారు 70 ఎకరాల్లో వరి పంట,15 ఎకరాల్లో తర్బుజ్ పంటలను ఆయన పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించాలని సంబంధిత ఏఈవోకు సూచించారు. ప్రభుత్వ పరంగా రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూస్తానన్నారు. అదేవిధంగా సాయి కృప రైస్ మిల్లును పరిశీలించి పలు సలహాలు,సూచనలను సిబ్బం దికి అందజేశారు. ఈయన వెంట తహసిల్దార్ విట్టల్, ఆర్ ఐ నారాయ ణ, ఏఈఓ సిరాజ్,రైతులు ఉన్నారు.

## ఘనంగా రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖానాపూర్ మండలం పాత ఎల్లపూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవత స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం వేడుకలు సోమవారం రోజున ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా మంగళ వారం రోజున రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనను అర్చకులు రేవంత్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు బుదవారం రోజుతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు నాగుల అంజ గౌడ్, చంద్రగిరి శేఖర్, గౌరవ అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్, పాకల సతీష్ గౌడ్, ఎళ్ళపూర్, నడింపల్లి, గోసంపల్లె, గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న జాన్సన్ నాయక్

**కడెం,ఏప్రిల్ 23, సూర్య మేజర్ న్యూస్ :**
హనుమాన్ జయంతి సందర్భంగా కడెం మండల్ లింగాపూర్ గ్రామ శివారులోని గోదావరి నది తీరాన స్వయంభుగా వెలిసిన గుర్రపు గుండు హనుమాన్ ఆలయాన్ని సందర్శించి, ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాదాసు నగేష్,



కుమ్మరి రంజిత్, ముత్తినేని శివయ్య, కసుల రాజేష్, కలకుంట్ల నరేష్, దుమ్మ సురేష్, కమ్మల స్వామి,నిరటి రాజేందర్,పార్టీ యువ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.